విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 29 అక్టోబర్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్ పరువు తీయొద్దు

మాజీ మంత్రి బాలినేని

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డికి ఉన్న పేరు ప్రతిష్టలను భంగం కల్గించే విధంగా మాజీ సీఎం జగన్ వేల కోట్లు ఉన్నా ఆస్తుల విషయంలో రచ్చకెక్కడం మంచి పద్దతి కాదని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైయస్ జగన్ విజయమ్మ, షర్మిల ఆస్తుల వ్యవహారంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న చర్చల్లో భాగంగా బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడారు. షర్మిల, విజయమ్మ విషయంలో కోర్టుకెళ్లడం మంచి పద్దతి కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి చెల్లెలు షర్మిల (ఆడపడుచు) కన్నీళ్లు ఆ ఇంటికే అరిష్టమని అన్నారు.

-విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు :

అనుమతి లేకుండా బాణసంచా విక్రయించొద్దు

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి అనుమతులు లేకుండా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తీసుకుంటామని ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కల్గిన వారు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఉండాలని, బాణసంచాలు, పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, శాశ్వత, తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఉండాలన్నారు.

- విశాలాంధ్ర, ఒంగోలు

'వెలిగొండ ప్రాజెక్టు'కు

రూ.2వేల కోట్లు ఇవ్వాలి

- ముంపు గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తక్షణమే ఇవ్వాలి
- సీపీఐ నేతల డిమాండ్
- జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్లకు వినతిపత్రాల అందజేత
- కనిగిరిలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ
- నేడు మంత్రులను కలవనున్న సీపీఐ బృందం

నేడు ప్రాజెక్టును సందర్శించనున్న మంత్రులు

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి తక్షణమే రూ.2వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టు పరిధిలోని 11 ముంపు గ్రామాల బాధితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జిల్లాలోని కనిగిరి, దర్శి, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మండల తహశీల్దార్లు, ఆర్డీవోలను సీపీఐ నేతలు కలిసి సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మార్కాపురం, కనిగిరి తదితర ప్రాంతాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం, వైసీపీ రాజకీయ పార్టీలు కొంతమేర పూర్తి చేసినప్పటికీ అనుకున్న స్థాయిలో ఇచ్చిన మాట ప్రకారం రాజకీయ నాయకులు ప్రాజెక్టు నిర్మాణంపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పేర్కొన్నారు. గతవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన సీపీఐ నాయకులు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో మంగళవారం ఇరిగేషన్‌శాఖ మంత్రితో కలసి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామితో పాటు జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు నేడు ప్రాజెక్టును సందర్శించనున్నారు.

-విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు : 2లో

ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు. అర్జీల పరిష్కారంపై అధికారులు శ్రద్ధ చూపాలని సూచించారు. మంత్రులు, శాసనసభ్యులకు వచ్చిన అర్జీలను సైతం ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లాలోని ఎస్టీలందరికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి అవసరతను బట్టి ముందస్తుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలన్నారు.

-విశాలాంధ్ర, బాపట్ల 2లో

శాస్త్రీయ దృక్పథంతో ఆలోచనలు చేయాలి

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-కొండపి : డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో జోన్-స్థాయి సైన్స్ ఫెయిర్‌ను సోమవారం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రారంభించారు. 'ఫ్యూచర్ ఆన్ 2024-25' పేరుతో రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు సంగీత వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి, వేదికపై ఉన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనం చేశారు. విద్యార్థులు రూపొందించి ఎగ్జిబిషన్‌లో పెట్టిన వివిధ ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్స్ వలన విద్యార్థుల్లో తమ ప్రతిభను చాటుకోవాలనే పోరాట స్ఫూర్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సైన్స్ ఫెయిర్స్‌లో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. తద్వారా శాస్త్రీయ దృక్పథం పెరగడంతోపాటు భయం తొలగి వ్యక్తిత్వ వికాసం కూడా వస్తుందన్నారు. విద్యార్థి దశలోనే అన్ని విధాలా మనోవికాసం సాధించాలని వారిలో స్ఫూర్తి నింపారు. ఉన్నత విద్యాభ్యాసం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం కూడా లభిస్తుందన్నారు. విద్యార్థులందరూ, ముఖ్యంగా

బాలికలు 18 సంవత్సరాలు నిండేవరకూ పెళ్లి చేసుకోకుండా చదువుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ దిశగానే 'బంగారు బాల్యం' పేరుతో జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమాలు కూడా రూపొందించిందన్నారు. టీచర్లు కూడా విద్యార్థులను తమ సొంత బిడ్డలుగానే భావించి ఆయా అంశాలపై వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కో-ఆర్డినేటర్ డి.జయ ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నేపథ్యాన్ని వివరించారు. .పి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ.ఎస్. కార్యదర్శి ఆదేశాల ప్రకారం సైన్స్, మ్యాథమాటిక్స్, సోషల్ స్టడీస్, ఐ.సి.టి., ఆర్ట్స్ అండ్ సైన్స్ విభాగాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు.

ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను వినతి పత్రాల ద్వారా విన్నవించారు. పీజీఆర్ఎస్‌లో 148 అర్జీలు నమోదయ్యాయి. పీజీఆర్ఎస్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆన్‌లైన్‌లో వచ్చిన ప్రతి అర్జీని నిక్షిప్తం చేయాలన్నారు. మంత్రులు, శాసనసభ్యులకు వచ్చిన అర్జీలను సైతం ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లాలోని ఎస్సీలందరికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 31వ తేదీన దీపావళి పండుగ నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి అవసరతను బట్టి ముందస్తుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలన్నారు. ఒకటో తేదీన ఉదయం ఐదున్నర గంటలకి లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది పింఛన్ నగదు పంపిణీ చేయాలన్నారు. అక్రమాలు జరగకుండా మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు బాధ్యత వహించాలన్నారు. యువతలో నైపుణ్యాల గణన సర్వే ప్రక్రియ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభించాలన్నారు. ఇందుకోసం ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున సచివాలయాల సిబ్బందిని ఎంపిక చేసి పంపాలన్నారు. సర్వే చేసే సచివాలయాల సిబ్బందికి ఈనెల 30వ తేదీన శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలు తనిఖీలు సోమవారం నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా ఎరువులు ఎక్కడైనా అధిక ధరలకు అమ్మిన, డిఏపి ఎరువుకి పురుగు మందులు లేదా మైక్రో న్యూట్రింట్స్ లింకు పెట్టి అమ్మిన, ఎరువులు అక్రమంగా నిల్వచేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ పి కి మండలంలో ఎటువంటి కొరత లేదని రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా సరఫరా చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి పి. వెంకట్రావు తెలియజేశారు. తరువాత స్టాక్ రిజిస్టర్లు మరియు బిల్లు బుక్కులు తనిఖీ చేశారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఏమి ఎరువులు నిల్వ ఉన్నాయి, ఎంత ధర అనే వివరాలు బయట బోర్డు ద్వారా రైతులకు తెలియజేయాలని సూచించారు.

టపాసు విక్రయదారులకు పర్మిషన్ తప్పనిసరి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : దీపావళి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో టపాసులు విక్రేదారులకు తప్పనిసరిగా పర్మిషన్ కలిగి ఉండాలని మండల స్టేషన్ ఎస్ఐ బి శ్రీకాంత్ తెలిపారు. అధికారుల సూచనల మేరకు విక్రయ ప్రదేశాల్లో చిన్నపిల్లలు, ధూమపానం చేయువారు లేకుండా చూసుకోవాలని సూచించారు. విక్రయ ప్రదేశాల్లో ఇటు వంటి అగ్ని ప్రమాదాలు గురికాకుండా తీసుకోవాలన్నారు. పర్మిషన్ లేకుండా విక్రయిస్తే తగు కఠిన చర్యలు తప్పవన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి.108 పైలట్ తెలిపిన వివరాలు మేరకు ముళ్ళమూరు గ్రామానికి చెందిన హరీష్ చెట్లు కత్తిరించే పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. హరీష్ నాయుడుపాలెం వెళ్లి పనులు ముగించుకొని తిరిగి ముండ్లమూరు వస్తుండగా వేంపాడు గ్రామ సమీపంలోని మలుపు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయినట్లు పొలంలో పనులు చేసుకునే వారు తెలిపారని చెప్పారు. ఈ ప్రమాదంలో హరీష్‌తలకు తీవ్ర గాయాలు అవ్వడంతో 108 వాహనంలో ఒంగోలు హాస్పిటల్ కి తీసుకు వెళ్లినట్లు వారు తెలిపారు. ముండ్లమూరు గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో జి వెంకటరావుకు చేయి విరగగా, కే సుబ్బారావుకు స్వల్ప గాయాలయ్యాయని 108 సిబ్బంది తెలిపారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

మారిటైమ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య

విశాలాంధ్ర-టంగుటూరు : కొండేపి నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెంలో కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సీటు తెచ్చుకొని ఓట్లు అడిగే వారిలా కాకుండా దామచర్ల కుటుంబానికి కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు 35 ఏళ్ల అనుబంధం ఉందని అన్నారు. పండుగ వాతావరణం మళ్లీ మొదలైందని సభ్యత్వ నమోదు కార్యక్రమంలోప్రతి కార్యకర్త చురుకుగా పనిచేసి రాష్ట్రంలోనే కొండేపి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీకి కార్యకర్తలే కీలకమని ఏ పార్టీకి లేనటువంటి సంస్థ గత కార్యకర్తలు ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి కోసం వంద రూపాయలు సభ్యత నమోదు తో ప్రమాదవశాత్తు వారికి ఏమైనా జరిగితే ఐదు లక్షల వరకు భీమా చేకూరే విధంగా చేశారని అన్నారు. కొండేపి నియోజకవర్గానికి ఒక మంత్రి 2 నామినేటెడ్ పదవులను ఇచ్చారని అందుకు ప్రతిఫలంగా సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే కొండేపి నియోజకవర్గం అగ్రగామిగా ఉంచాల్సిన బాధ్యత మనపై ఉందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో మీటింగ్ పెట్టుకోవాలంటేనే ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని గుర్తు చేశారు. నేడు ఆ పరిస్థితిలో రాష్ట్రంలో లేవని ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం నెలకొన్నదని అందుకు కారణం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటమే కారణమని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులెత్తటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ దామచర్ల సత్య పార్టీ శాశ్వత సభ్యతంగా లక్ష రూపాయలతో సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గంలోని 6 మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టంగుటూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్ జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు బెజవాడ వెంకటేశ్వర్లు బత్తుల బ్రహ్మానందం పాల్గొన్నారు.

'వెలిగొండ ప్రాజెక్టు'కు రూ.2వేల కోట్లు ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి తక్షణమే రూ.2వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టు పరిధిలోని 11 ముంపు గ్రామాల బాధితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో జిల్లాలోని కనిగిరి, దర్శి, యర్రగొండ పాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మండల తహశీల్దార్లు, ఆర్డీవోలను సీపీఐ నేతలు కలిసి సోమవారం వినతిపత్రాలు అందజేశారు. మార్కాపురం, కనిగిరి ప్రాంతాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. నేడు వెలుగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా ప్రతినిధి బృందంతో పాటు దర్శి, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియో జకవర్గాల నాయకులు, కార్యకర్తలు మంత్రులను కలవనున్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సీపీఐ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాల పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న విషయం విదితమే. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు దీరిన అనంతరం జిల్లాలో ప్రధాన జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం వివిద రూపాల్లో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలను సీపీఐ నాయకులు కలిసి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. అదే విధంగా అధికారులు కూడా పలు దఫాలు వినతిపత్రాలు అందజేశారు. తద్వారా స్పందించిన మంత్రులు నేడు ప్రాజెక్టును సందర్శించేందుకు వస్తున్నారు. మంగళవారం ఇరిగేషన్‌శాఖ మంత్రులతో పాటు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామితో పాటు జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు

కనిగిరిలో..

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. కనిగిరి ఆర్డీఓ శివ శేషవర్ధన్ రెడ్డికు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రవీంద్రబాబు సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు యస్.డి.యాసిన్ సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు దళిత హక్కుల పోరాటసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ జి రమణయ్య షరీఫ్ తిరుపాలు మీరావలి బాలకోటయ్య జి.రమణయ్య అంకమ్మ అంజమ్మ ఇస్రాజ్ సురేష్ అమ్ముల్లా ఉన్నారు.

నీటి ప్రత్యామ్నాయం లేదు..

వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయండి : సీపీఐ

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రకాశ ప్రాంత ప్రజల చిరకాల కోరిక పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు, ముంపు గ్రామాల బాధితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ క్రింద తక్షణం 2వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో అందె నాసరయ్య మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా వివక్షతకు గురవుతున్న ప్రాంతం ఏదైనా ఉంది అంటే అది ఒక్క పశ్చిమ ప్రకాశం మాత్రమేనని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని ప్రాంతం ఈ దేశంలో ఏదైనా ఉందంటే అది ఒక్క మార్కాపురం డివిజన్ మాత్రమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ముంపు గ్రామాల ఆవేదనను అర్థం చేసుకొని వారికి ఇవ్వాల్సిన ఆర్‌ఆర్ ప్యాకేజీని మంజూరు చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం, పార్టీ నాయకులు దుప్పట్ల కాశయ్య, బొద్దకూరపాటి గోపి, చిత్తారి పెద్దన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి 2 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ, సిపిఐ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆవుల సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. మండల సిపిఐ కార్యదర్శి కె కోటేశ్వరరావు, ఏపీ రైతు సంఘం నాయకులు పీవీ కొండయ్య, సిపిఐ నాయకులు బి.మాలకొండయ్య, పత్రా పిచ్చయ్య తిరుపతయ్య రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : వెలుగొండ ప్రాజెక్టుకు తక్షణమే 2వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకటరావు సోమవారం గిద్దలూరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు పరిధిలోని 11 ముంపు గ్రామాల బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కెవి రమణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరాం శ్రీనివాస్, జె అంకయ్య, తదితరులు ఉన్నారు.

ఏళ్లు గడుస్తున్నా..'వెలిగొండ'పై నిర్లక్ష్యమే

ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వాధికారులకు సీపీఐ వినతి

విశాలాంధ్ర-దొనకొండ: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఈ బడ్జెట్‌లోనే రూ.2 వేల కోట్ల నిధులు తక్షణమే మంజూరు చేయాలంటూ దర్శి నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి యం.రమేష్‌బాబు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ బి.రమాదేవికి వినతి పత్రాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అందజేశారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ వినతి పత్రంలోని విషయాలను జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు. మండల కార్యదర్శి చెన్నుబోయిన గురుమూర్తి మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో పంట కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరేటి బాలయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజి, దొనకొండ కార్యదర్శి చెన్నుబోయిన గురుమూర్తి, బి.మరియదాసు, సిహెచ్ లక్ష్మీదేవి, ఏసులు, కందుల పెద్ద బాలయ్య, బెజవాడ మునలయ్య, పదరా పెద్ద వెంకటయ్య, బెజవాడ అంకయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లపాడు లోని స్థానిక మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయంలో తర్లుపాడు పాడు మండల సమితి సిపిఐ నాయకులు, అందే నాసరయ్యల ఆధ్వర్యంలో శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలసమితిసిపిఐనాయకులువీరయ్య, పివి కొండయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కంభం : వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సోమవారం సి పి ఐ నాయకులు కంభం తహసీల్దార్, వి కిరణ్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు తక్షణమే ప్రభుత్వం 2000 కోట్ల నిధులను వెంటనే కేటాయించాలని ఆయన అన్నారు. అనంతరం కంభం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి వి జోసెఫ్, గిద్దలూరు నియోజకవర్గ ఏపీ రైతు సంఘ కార్యదర్శి దాకాల పుల్లయ్య, ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి ఆర్ యోగయ్య, వ్యవసాయ సంఘం కార్యదర్శి వేల్పుల రంగయ్య, కంభం మండల సిపిఐ కార్యదర్శి శెట్టెం శ్రీనివాసుల పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : పశ్చిమ ప్రకాశం వరప్రసాదినిపూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కు రెండు వేల కోట్లు రూపాయలు కేటాయించి త్వరితగతిన పూర్తిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హయ్యద్ హౌలాలి అన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ను పూర్తి చేసి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా సోమవారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కి వినన పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, ఆర్ సూరిబాబు, వజ్రాల సుబ్బారావు, ఆకుల మోహన్ రావు, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు సందర్శిస్తారని, అదేవిధంగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, కార్పొరేషన్ల చైర్మన్‌లు, ఎమ్మెల్యేలు, ఇంచార్జ్‌లు, అధికారులు పాల్గొంటారని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం దోర్నాల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు మన ప్రాంతానికి ఎంత ఆవశ్యకత అనేది తెలియపరచేందుకు ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ రైతులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, షేక్ మాబు,జంగిలి పిచ్చయ్య ., కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, బొల్ల బాలకృష్ణారెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదరా మల్లయ్య, పఠాన్ ఖన్, షేక్ ఇస్మాయిల్, షేక్ నజీర్ బాషా, సోమేపల్లి శేఖర్ కర్రావుల రాజేంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటాం

సానికొమ్ము తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం పార్టీలో సభ్యత్వ నమోదు చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అలానే అన్నాడు లేని విధంగా తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాలుగా కార్య కర్తలకు అండగా ఉంటూ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టి కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన ప్రమాదం జరిగిన కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవడం లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందన్నారు.ప్రస్తుతం 100 రూపాయలతో సభ్యత్వం చేసుకుంటే రెండు లక్షలు

ఉన్న ప్రమాద బీమా రూ.5 లక్షల వరకు పెంచిందన్నారు. అలానే సహజ మారణానికి రూ.10వేల బీమా సౌకర్యం కూడా వస్తుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కూడా సభ్యత్వ నమోదు ఈవిధిగా చేసుకోవాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి,మల్లెబోయిన గంగరాజు,నూనె నారాయణ, లక్కిరెడ్డి మురళి,కనకరాజు, షేక్ జిలాని, మస్తాన్, రవికుమార్,నూనె రాజయ్య, కళ్ళు దేవరం, గంగాధర్ మరియు తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలకు స్థలాల పరిశీలన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగంపల్లి, వెలిగండ్ల, మునగపాడు, నాగిరెడ్డిపల్లి, వద్దిమడుగు, అంబాపురం, చౌటపల్లి, కొనకనమిట్ల. గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలకు మరుగుదొడ్ల నిర్మాణాలకు నీటి వసతి కల్పించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడంతో సోమవారం మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి సృజన ఆయా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల వద్ద మరుగుదొడ్ల ఏర్పాటుకు నీటి వసతి కల్పించేందుకు, స్థలాలను పరిశీలించారు. నీటి వసతి ఉన్నదా లేదా అని ఆయా కేంద్రాల్లోని కార్యకర్తలను అడిగి తెలుసు కున్నారు. అవసరమైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి, నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిష్కారానికి ఈ బడ్జెట్లోనే 2 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని, ప్రాజెక్టు నిఖర జలాలు కేటాయించాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. జూనియర్ అసిస్టెంట్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా, పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి, వరప్రదాయిని అయిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు 1996లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టు 80% వరకు పూర్తి అయింది. ఇంకా 2వ టన్నెల్ 5 కిలోమీటర్ల మేర లైనింగ్ వర్క్, టన్నెల్ నుండి రిజర్వాయర్ వరకు త్రవ్విన కెనాల్కు 5 కిలోమీటర్ల లైనింగ్ వర్క్ పూర్తికాని పనులను పూర్తి చేయడానికి షుమారు 800ల కోట్లు అవసరమవుతాయని, రిజర్వాయర్

11 ముంపు గ్రామాల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లబ్ధిదారులు 7500 మందికి పరిష్కారం చేయడానికి 1065 కోట్లు అవసరమవుతాయని మొత్తం మీద 2000 కోట్ల వరకు అవసరమవుతాయని ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ వర్గాల ద్వారా తెలిసిందన్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్ట్ కెనాల్ పనులు పూర్తి చేయాలన్నారు. కెనాలు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్టు నిఖర జలాలు కేటాయించాలని జి.ఓ. చేయాలన్నారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి నక్కు తిరుపతయ్య, మన్నే సాంబశివరావు, ఎన్.యోగయ్య, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, ఎన్ బ్రహ్మయ్య, డి.దస్తగిరి ఉన్నారు.

విశాలాంధ్ర-కొమరోలు : పూల సుబ్బయ్య వెలుగొండ

ప్రాజెక్ట్ పూర్తికి, నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ద్వారా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి, ఈ బడ్జెట్ లోనే రెండువేల కోట్లు నిధులు మంజూరు చేయాలని, ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు, తాగునీరు ఇవ్వాలని, సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాచర్ల, గిద్దలూరు, కొమరోలు, మండలాల తహసీల్దారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా కడప, ప్రకాశం, నెల్లూరు మూడు జిల్లాల రైతాంగానికి ప్రజలకు తాగునీరు సాగునీరు అందుతుందని ముఖ్యంగా కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ నీళ్లు తాగడం ద్వారా అనేక అనారోగ్య పరిస్థితుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజక వర్గ కార్యదర్శి రమణ, జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 29 । అక్టోబర్ । 2024

స్పందనకు అధికారులు డుమ్మా

విశాలాంధ్ర-పొన్నలూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించే స్పందన సోమవారం వెలవెలబోయింది. మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు స్పందన కార్యక్రమానికి రాకపోవడంతో అర్జీదారులు ఉసురుమని వెనుతిరి గారు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ తప్ప మిగతాధికారులు స్పందన కార్యక్రమానికి హాజరు కాలేదు స్థానిక మండల కార్యాలయంలో ఎమ్మార్వో ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలు అర్జీలను స్వీకరించారు మండలంలోని వివిధ గ్రామాల నుండి అర్జీదారులు ఉదయం 10 గంటలకు కార్యాలయానికి చేరుకుని సంబంధిత అధికారులకు కోసం పడిగాపులు కాశారు అధికారులు వచ్చి సంతకాలు చేసి ఎవరి పని మీద వారు వెళ్ళిపోయారు. సంబంధిత అధికారులు కోసం పడిగాపులు కాసి ఇంటి ముఖం పట్టారు స్పందనకు హాజరు కావలసిన అధికారులు మండల పరిషత్ హౌసింగ్ పంచాయతీరాజ్ విద్యుత్ శాఖ తోపాటు ఏ ఇతర శాఖలకు చెందిన అధికారులు హాజరు కాలేదు దీంతో అర్జీదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల గ్రామపంచాయతీలోని ఆర్ బి కే కేంద్రం నందు ప్రభుత్వ సబ్సిడీ సెనగ విత్తనాలను మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భువనేని వెంకటేశ్వర్లు సోమవారం సబ్సిడీ శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు టీ భూపాల్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ రా రసూల్ బి నాయకులు మేకల నరసింహారావు మేకల పెద్ద నరసింహులు నల్లబోతుల రామయ్య మేకల సురేష్‌లు పాల్గొని రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

శ్రీకాళహస్తి బాటను కాపాడండి

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని విరాట్ నగర్ దగ్గర ఆక్రమణలకు గురవుతున్న శ్రీ కాళహస్తి బాటను కాపాడాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ కార్యదర్శి జీవి అరవింద రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ బాట తన పేరు మీద ఉందని విరాట్ నగర్ వాసులకు నడిచే హక్కు కూడా లేదని ఒక వ్యక్తి హద్దురాలను ఏర్పాటు చేస్తున్నాడని కార్యదర్శికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్రీకాళహస్తి బాటను ఆక్రమణదారుల నుండి కాపాడాలని విశ్వబ్రాహ్మణుల సేవా సంఘం అధ్యక్షులు నోసం నాగేంద్ర చారి కోరుచున్నారు.

పంచారామాల ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు ఆర్టీసి డిపో నుంచి కార్తీక మాసం సందర్భంగా పంచారామాల ప్రత్యేక బస్సులు నడపబడుతున్నాయని ఆర్టీసి డిపో మేనేజర్ బి.చంద్ర శేఖర్ తెలియజేసారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసంలో ఒకేరోజులో పంచారామాల దర్శనం ఉంటుందని నవంబర్ 04,11,18,25 రోజుల్లో రాత్రి పది గంటలకి ఈ బస్సులు బయలుదేరుతాయి మరలా సోమవారం రాత్రికి గిద్దలూరు చేరుకుంటాయి. ఈ పంచారామ క్షేత్రాల్లో ఒకటి అమరారామం, రెండోది సోమరామం, మూడోది క్షీరారామం, నాలుగోది ద్రాక్షారామం అలాగే ఐదోది కుమరారామం, చార్జీల ప్రకారంగా ఎక్స్‌ప్రెస్ బస్సులకు 1700, అల్ట్రా డీలక్స్‌కి 2100, సూపర్ లగ్జరీ 2200 రూపాయలు చార్జీలుగా నిర్ణయించబడ్డాయి. అందరికీ కూడా ప్రత్యేకమైన విజ్ఞప్తి ఏమనగా భక్తులు 30 మంది కన్నా ఎక్కువ ఉన్నచో ఓంకారం, శ్రీశైలం మహానంది, యాగంటి అహోబిలం, భైరవకొండ బ్రహ్మంగారిమఠం వంటి పుణ్యక్షేత్రాలలో డిమాండ్ ప్రకారం కూడా ప్రత్యేక బస్సులు నడప బడతాయని తెలిపారు.

'వెలిగొండ ప్రాజెక్టు' పశ్చిమ ప్రాంత రైతుల చిరకాల కోరిక

విశాలాంధ్ర - బేస్తవారిపేట : వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ. 2 వేల కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరుతూ మండల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ ఎ.జితేంద్రకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ కు నిధుల కేటాయింపుతోపాటు ప్రాజెక్ట్ పరిధిలోని 7500 మంది నిర్వాసితులకు తక్షణం ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్ట్ కెనాల్ పనులు పూర్తి చేయాలని, కెనాల్స్ కు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని, ప్రాజెక్ట్ కు నికర జలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు వెలుగొండ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి వి. జోసెఫ్, ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ఢాకాల పుల్లయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ యోగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల అంకయ్య, సీపీఐ కంభం మండల కార్యదర్శి ఏలేం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితి పిలుపుమేరకు సోమవారం సిఎస్పురం

సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిఎస్పురం తాసిల్దార్ ఆఫీస్ చేరుకొని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎస్వెవై పెద్ద మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజలకు రైతాంగానికి పశ్చిమ ప్రాంత ఆశ జ్యోతి అయిన టువంటి కామ్రేడ్ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మించడమే ఏకైక పరిష్కారమన్నారు. రైతాంగం చిరకాల కోరిక తీర్చాలని సిఎస్పురం మండల తాసిల్దార్ వారికి వినతి పత్రం సమర్పణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జాయింట్ కార్యదర్శి గువ్వల నరసింహులు రైసంగం నాయకులు బి వెంకటేశ్వర్లు బండారి వెంకటేశ్వర్లు ఇర్ల అంజయ్య ఇర్ల రవణమ్మ బి వెంకటయ్య ఇర్ల పెద్ద వెంకటేశు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పొదిలి : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి నిధులు, నికరజలాలు కేటాయించాలని కోరుతూ ప్రకాశం జిల్లా సిపిఐపార్టీ నాయ కులు పొదిలి మండల రెవెన్యూ అధికారి యంవి కృష్ణారెడ్డి కు సోమవారం వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పొదిలి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కె వెంకట రత్నం మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాలు అంతరించి ఎడారిగా మారుతుందని ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు గుజ్జుల యలమందారెడ్డి, పూల సుబ్బయ్య, సానికొమ్ము కాశిరెడ్డి, కోటపాటి గురుస్వామి రెడ్డి, తుపాకుల బసవయ్య , దొనపాటి భూపాల్ రెడ్డి, ఆవుల ఈశ్వర్ రెడ్డి, రావులపల్లి చెంచయ్య లాంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు జిల్లాకు వచ్చే ప్రాంతాలను రక్షించుకోవాలంటే కృష్ణా జలాల సాధనే ఏకైక పరిష్కారమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, సుంకర అంజిరెడ్డి, మేకల దేవయ్య, గురు స్వామి, ఏఐటీ యూసీ నాయకులు, చెన్నయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికి ఈ బడ్జెట్లో 2000 కోట్ల నిధులు మంజూరు చేయాలి శ్రీనివాస్ సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి డి శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతక మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు సిపిఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రాజెక్ట్ పూర్తికి, నిర్వాసితుల ప్యాకేజీ పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని, ప్రాజెక్టు నిఖర జలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ ఖాసీం, అనంత రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

సీపీఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-కురిచేడు : వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయుటకై రెండు వేల కోట్ల తక్షణమే నిధులు విడుదల చేయాలని దర్శి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కురిసేడు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ గుండా ప్రాజెక్టు శంకుస్థాపన జరిగి 30 సంవత్సరాల గడుస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం పాలకులకు జిల్లా మీద ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది అని ఆయన పేర్కొన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం తుది దశకు చేరిందని వెంటనే రెండు వేల కోట్లు నిధులు కేటాయించి ప్రాజెక్టు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ముంపు గ్రామాలను ఖాళీ చేయించి ప్రాజెక్టులో మీరు నింపాలని ఆయన కోరారు. విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు సందర్శనకు రావటం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పశ్చిమ ప్రకాశం వరప్రదాయని ఆయన వెలుగొండను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పరిధిలో కెనాల్సును తవ్వి చిన్న కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం కురిచేడు మండల తహసీల్దార్ గద్దల రజనీకుమారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాచర్ల : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తికి నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ ద్వారా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి ఈ బడ్జెట్ లోనే రెండువేల కోట్లు నిధులు మంజూరు చేయాలని ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు తాగునీరు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాచర్ల మండల తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా కడప, ప్రకాశం, నెల్లూరు, మూడు జిల్లాల రైతాంగానికి ప్రజలకు తాగునీరు సాగునీరు అందుతుందని ముఖ్యంగా కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ నీళ్లు తాగడం ద్వారా అనేక అనారోగ్య పరిస్థితుల్లో ప్రజలు, అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి రమణ, జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు సోమవారం పుల్లలచెరువు మండల తహసీల్దార్ మహమ్మద్ నయూమ్‌కి వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి గురునాథం మాట్లాడుతూ 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును శంకుస్థాపన జరిపి 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు వెలుగొండను పూర్తి చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శన మనీ గురునాథం విమర్శించారు. రైతులు ఏళ్లతరబడి ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. పాత అలైన్మెంట్ ప్రకారమే నిర్మించాలని బలంగా కోరుకుంటున్నారు. కాలువ పూర్తయితే యండ్రపల్లి, మల్లపాలెం, వెంకటరెడ్డిపల్లె, ఉమ్మడివరం, పుల్లలచెరువులకు తాగు, సాగు నీటి ఇబ్బందులు శాశ్వతంగా తీరిపోతాయనడంలో సందేహం లేదనీ ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గురునాథం డిమాండ్ చేశారు.

రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కృషి

గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలేమ్ రాజు

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని టీడీపీ నాయకులు గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలేమ్ రాజు పేర్కొన్నారు. సోమ వారం వేమూరులో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభు త్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని, అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ సకాలంలో పెన్షన్లు, జీతాలు అందిస్తూ ప్రజ లందరి మన్ననలు పొందుతుంద న్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిలో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేస్తే ప్రస్తుతం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని వివరించారు. ఉచిత ఇసుక పాలసీను అమలు చేస్తూ కూలీలందరికీ పని కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా రాజధాని అమరావతిని వేగంగా అభివృద్ధి చేస్తూ గత ప్రభు త్వం చేసిన తప్పిదాలను పునరా వృత్తం కాకుండా చర్యలు చేపట్టార న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేర కు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్ర మానికి దీపావళి నుంచి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని షాలెం రాజు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి పార్టీ ప్రతిష్ఠ పెంచాలని తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ యువనేత మంత్రి లోకేష్ బాబు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో సభ్యత్వం తీసు కున్న వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందించే వారిని ప్రస్తుత ప్రమాద బీమాను 5 లక్షల రూపాయలకు పెంచి కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తున్నారని కొని యాడారు.

పేకాటరాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని దేవరపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురును అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై మాల్యాద్రి తెలిపారు. అందిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడిచేశామని, వారివద్ద నుండి రూ.9,200 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎస్సై మల్యాద్రి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కేంద్రంలో ఉన్న ఎన్ డీ ఏ ప్రభుత్వంలో మేజర్ భాగస్వామి అయిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చీరాలలోని రాజారామ్మోహన్‌రాయ్ రోడ్డులో నిర్వ హించారు. ఈ సందర్భంగా బండారుపల్లి హేమంత్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా కొనసాగుతున్న భారత దేశం ప్రపంచంలో విలువైన స్థానాన్ని పొందిందన్నారు. దేశ వ్యాప్తంగా పది కోట్లకు పైగా సభ్యత్వాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పల వెంకటరమణారావు, వెంకటేష్, కె ఎస్ వెంకటేశ్వ రరావు, తడవర్తి చంద్రశేఖర్, రఘు, హనుప్రసాద్‌లు పాల్గొన్నారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర - చీరాల : రక్తదానం మరొకరికి ప్రాణదానమని చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్ అన్నారు.సోమవారం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చీరాల డీఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబి రం నిర్వహించారు.ఈ సందర్భంగా చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా నేడు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని,రక్తదానం ప్రాణ దానంతో సమానమన్నారు.అన్నీ దానాలలో రక్తదానం గొప్పదని, రక్తం అవసరమైన వారికి రక్తం ఇచ్చి వారి ప్రాణాలను కాపాడ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ సిఐలు,ఎస్ఐ లు,ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిని,తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

విశాలాంధ్ర - వేటపాలెం : రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి (ఇంటీరియం రిలీఫ్) ప్రకటించాలని ఎస్టీయూ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం వేటపాలెం మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులచే ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన పిఆర్సి బకాయిలు, డిఏ బకాయిలు, ఏపీ జి ఎల్ ఐ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులపై యాప్ల భారం తగ్గించాలని, విద్యార్థుల అపార్ ఐడి నమోదుకు సమయం ఇవ్వాలని, ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వంకా ప్రభాకర్ రావు,చీరాల పట్టణ బాధ్యులు రమేష్ ,ఆదిశేషు , రాజ్ కుమార్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని జాగర్లమూడి ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, 90 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పుస్తకాల దాత రోటరీ సభ్యుడు నాగబడు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు చేయూత ఇస్తామని చెప్పారు. కార్యదర్శి కోమటి ఆంజనే యులు, సభ్యులు దూళిపల్లి సత్యనారాయణ, పంబి సదానందరెడ్డి, పోలిశెట్టి చంద్రం, రోటరీ సిబ్బంది రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాసరావు రోటరీ సేవలను దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఖైదీలు ఉచిత న్యాయ అవగాహన

సీనియర్ సివిల్ జడ్జి టి.లీలావతి

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో ఆర్థికంగా కేసు న్యాయవాదితో వాదించుకోలేని వారికి న్యాయస్థానం ద్వారా ఉచిత న్యాయం పొందే అవకాశం ఉందని సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి గుంటూరు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ టి. లీలావతి అన్నారు. సోమవారం రేపల్లె సబ్‌జైల్లో ఖైదీలకు ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమాన్ని ఆమె నిర్వ హించారు. ఈ సందర్భంగా సబ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న 24 మంది ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా స్తోమత లేని ఖైదీలు ఎవరైనా ఉంటే సబ్ జైల్ అధికారి ద్వారా అర్జీ స్థానిక న్యాయస్థానానికి పెట్టుకుంటే జడ్జి పూర్వాపరాలు పరిశీలించి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయ సహాయం పొందే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సబ్‌జైల్లో వసతులు సౌకర్యాలు, భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకు న్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల మారిన చట్టాలకు అనుగుణంగా ఖైదీలకు కొంత వెసులుబాటు కల్పిస్తూ చట్టాలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ జి.కుమార్ బాబు, పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సబ్ జైల్ అధికారి వెంకటేశ్వరరావు, సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

పెంచి జీఎస్టీని ఎత్తివేయాలి

- ఎల్ఐసి బ్రాంచ్ ముందు ఏజెంట్లు నిరసన

విశాలాంధ్ర - రేపల్లె : మచిలీపట్నం ఎల్ఐసి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లకు కమిషన్ పెంచాలని, జీఎస్టీ ఎత్తివేయాలని, పాలసీదారులకు పాలసీలపై బోనసులు పెంచాలని కోరుతూ రేపల్లె బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లు సోమవారం బ్రాంచ్ కార్యాలయం వద్ద గేట్ మీట్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏజెంట్లు పెద్ద పెద్ద నినాదాలు చేస్తూ ఏజెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. సోమవారం నాడు పూర్తి డ్రై డే గా పాటించి ఏజెంట్లు అందరూ నిరసన తెలియజే చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డి బసవరాజు, కార్యదర్శి ఎం రాంబాబు, ట్రెజరర్ టిడిఎల్ ప్రసాద్, ఉపాధ్యక్షులు చిరంజీవి, జగన్నాధ రావు, ఎస్ పద్మావతి, జాయింట్ సెక్రెటరీ ఉపేంద్ర, ఆర్గనైజర్ సెక్రెటరీ పీవీ సుబ్రహ్మణ్యం, డివిజన్ కార్యదర్శి గరికపాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ భాను ప్రసాద్, ఎడ్ల పల్లి కిషోర్, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కరణం వెంకటేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - చీరాల : రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలిచే కరణం వెంకటేష్‌కు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని జగజ్జీవనరావు చైర్ పరిశోధకులు తేళ్ళ రాంబాబు అన్నారు.సోమవారం డాక్టర్ బాబు జగజ్జీవనరావు చైర్ పరిశోధకులు తేళ్ళ రాంబాబు ఆధ్వర్యములో ఈపూరుపాలెం స్ట్రైట్ కట్ట వద్ద నివసిస్తున్న పేద విద్యార్థులకు చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తేళ్ళ రాంబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కరణం బాలరామకృష్ణమూర్తి, తనయుడు కరణం వెంకటేష్,మారెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలన్నారు. సుదీర్ఘమైన అనుభవం కలిగిన 40 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఎంతో మందికి ఉద్యోగాలలో, వ్యవసాయ రంగంలో పేద ప్రజల పక్షాన నిలబడిన మహోన్నతమైన వ్యక్తి కరణం బలరామకృష్ణమూర్తి అని,ఆయన తనయుడు వెంకటేష్ కూడా ప్రజల పక్షాన నిలబడుతూ ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ఆ భగవంతుడు వెంకటేష్ కుటుంబాన్ని ఆశీర్వదించాలన్నారు.

పందులను యజమానులు కట్టడి చేయండి

- రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : పందుల యజమానులు పందులను రోడ్లమీద, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో, ఇళ్ల మధ్యలో వదలకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు యజమానులకు తెలియజేశారు. సోమవారం పందుల యజమానులకు రేపల్లె పురపాలక సంఘంలో సమావేశం ఏర్పాటు చేసి పందులను బయట వదిలితే వాటి నిర్మూలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పందుల యజమాలకు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మాంగ, శానిటరీ ఇనిస్పెక్టర్ రామచంద్ర రావు, కే సుబ్బారావు, ఎన్ సురేంద్ర పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు దీపావళి బోనస్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె 17వార్డులోని ఇసుకపల్లి చేనేత సహకార సంఘం నందు 170 మంది చేనేత కార్మికులకు దీపావళి కానుకగా లక్ష రూపాయలు పైగా బోనస్ ను అందజేసినట్లు సొసైటీ మేనేజర్ కే శోభన్ బాబు తెలిపారు. సోమవారం సొసైటీ నందు జరిగిన కార్యక్రమంలో చేనేత కార్మికులకు బోనస్ మొత్తాలను టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్ అందజేశారు. టిడిపి నాయకులు దివి రాంబాబు, 17వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, సొసైటీ మాజీ అధ్యక్షులు కె.వి నాంచారరావు, మేనేజర్ కే శోభన్ బాబు, సొసైటీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు

-బాపట్ల డీఆర్సీ ఏడీఏ హుస్సేన్

విశాలాంధ్ర-కొల్లూరు : రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా పంట దిగుబడులు పెంపొందించడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది కృషి చేయాలని బాపట్ల డీఆర్సీ ఏడీఏ హుస్సేన్ అన్నారు. సోమవారం కొల్లూరులోని మండల పరిషత్తు కార్యాలయంలో రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖాధికారులు, సిబ్బందికి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తన్న ప్రతి కార్యక్రమాన్ని రైతులకు వివరించడంతోపాటు, రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందడానికి అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో రేపల్లె ఏడీఏ విజయబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వస్త్ర వ్యాపారి మృతి

విశాలాంధ్ర - మార్టూరు : స్థానిక జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వస్త్ర వ్యాపారి మృతి చెందాడు. ఏఎస్ఐ మహబూబ్ బాషా వివరాలు ఇలా ఉన్నాయి. తెనాలికి చెందిన పగడాల కుమార్(45)ద్విచక్ర వాహనంపై తిరుగుతూ బట్టల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో తెనాలి నుండి నెల్లూరు బైకుపై వెళ్తున్న కుమార్ సోమవారం తెల్లవారుజామున మూడున్నర గంటల ప్రాంతంలో స్థానిక అమరావతి నూలు మిల్లు సమీపంలో వాహనం అదుపుతప్పి రెండు రోడ్ల మధ్యగల డివైడర్ను ఢీకొని బైక్ తో సహా ఎగిరి ఒంగోలు నుండి మార్టూరు వైపు వెళ్లే రోడ్డుపై పడిపోయాడు. ప్రమాద తీవ్రతకు కుమార్ తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు కుమార్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు పరీక్షించిన వైద్యులు ధృవీకరించారు. మృతుడు కుమార్ కు భార్య,కుమార్తె,కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న ఏఎస్ఐ మహబూబ్ బాషా కుమార్ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలోశవ పంచనామా చేయించి బంధువులకు అప్పగించారు.

చలపతి,విజయవర్ధన్‌రావులను విడుదల చేయాలి

జీవిత ఖైదీల విడుదల సాధన సమితి డిమాండ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 30 సంవత్సరాలుగా జీవిత ఖైదు అనుభవిస్తున్న1993లో చిలుకలూరి పేట బస్సు దహనం కేసులో నిందితులు సాతులూరి చలపతి,గంటెల విజయవర్ధన్‌రావుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జేవి మురళిని కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవిత ఖైదీల విడుదల కోసం రూపొందిస్తున్న మార్గదర్శకాలలో ఉన్నటువంటి కొన్ని అమానవీయ నిబంధనల వలన వందలాది మంది సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విముక్తి చిరుతల కచ్చి రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌జే విద్యాసాగర్ మాట్లాడుతూ, మరణశిక్ష నుంచి జీవిత ఖైదుగా మారిన వారు విడుదలకు అనర్హులు అనే మార్గదర్శకాన్ని మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం తొలగించ గలిగితే, సమాజంలో ఆర్థిక అసమానతలు, జీవనోపాది లేమి కారణంగా నిదితులుగా మారిన చలపతి విజయవర్ధన్ రావులు విడుదల అయ్యే అవకాశం ఉందనీ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. 1993 మార్చి 8 న జరిగిన చిలుకలూరిపేట బస్సు దహనం కేసులో 32 యేండ్ల వాస్తవ కఠిన కారాగార శిక్ష రిమిషన్ తో కలిపి 40 సంవత్సరాలు జీవిత ఖైదు శిక్ష పూర్తి చేసుకున్న నిందితులు సాతులూరి చలపతి, గంటెల విజయవర్ధన్ రావులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పౌర సమాజం నుండి మద్దతు కోసం కృషి చేస్తున్నదని విద్యాసాగర్ తెలిపారు. నెల్లూరు, రాజమండ్రి, అమలాపురం, విశాఖపట్నంలలో సంఘీభా సమావేశాల కోసం ఏర్పాట్లు జరుగుచున్నవనీ జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ప్రతినిధి నాగార్జున రెడ్డి తెలిపారు. చలపతి విజయవర్ధన్ ల విడుదల పట్ల పౌరసమాజం సానుకూల వైఖరిని దృష్టిలో ఉంచుకుని, మరణశిక్ష నుంచి జీవిత ఖైదుగా మారిన వారు విడుదలకు అనర్హులు అనే మార్గదర్శకాన్ని మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం తొలగించగించి, చిలుకలూరిపేట బస్సుదహనం కేసులో నిందితులు సాతులూరి చలపతి గంటెల విజయవర్ధన్ రావుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడానికి చొరవ తీసుకోవాలనీ జీవిత ఖైదీల విడుదల సాధన సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టి చేతుల బాస ఎడిటర్ ఎన్.జె.విద్యాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి, విసికె నియోజక వర్గ ఇన్చార్జి రెగులగడ్డ చంద్రశేఖర్, అడ్వకేట్ పవన్ కుమార్, జర్నలిస్టులు దాసు, చిన్న , శ్రీరామ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నకిలీ వైద్యులకు సహకరిస్తున్న

డీఎంహెచ్‌వోపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు వినయ్ ఫిర్యాదు

విశాలాంధ్ర - బాపట్ల : నకిలీ సర్టిఫికేట్‌లు సృష్టించి వైద్యులుగా చలామణి అవుతున్న కనకాల మధుబాబుకు సహకరిస్తున్న డీఎంహెచ్‌పై చర్యలు తీసుకోవాలని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, భీమ్‌ఆర్మీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య కలెక్టర్ వెంకటమురళికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రిజాయిస్ ఫిజియోథెరపీ హాస్పిటల్‌కు అనుమతులు కోరుతూ డీఎంహెచ్‌వోకు సమాచార హక్కు చట్టం ద్వారా కోరినట్లు తెలిపారు. మధుబాబు బీపీటీ కోర్సు చేశానని చెప్పి నకిలీ సర్టిఫికెట్ సృష్టించి రోగుల దగ్గర అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాడని గత నెల 23న డిఎంహెచ్‌వోకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో సిబ్బంది రమేష్,శ్రీను నకిలీ సర్టిఫికెట్ సృష్టించిన కనకాల మధుబాబుతో ఏకమై అసలు విషయాన్ని పక్కదో పట్టిస్తున్నారన్నారు. మధుబాబు కీళ్ల వైద్య నిపుణులు, ఉబకాయుల వైద్య నిపుణులు ఉచిత వైద్యం అంటూ కొన్ని గ్రామాలలో క్యాంపులు పెట్టి పేద ప్రజల దగ్గరుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసినట్లు తెలిపారు. నకిలీ సర్టిఫికేట్‌లు సృష్టించిన మధుబాబు సహకరించిన డీఎంహెచ్‌వోపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అంబేద్కర్ పేరు తొలగించటం దుర్మార్గం

- వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విజయవాడలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పేరు తొలగించటం దుర్మార్గమని బాపట్ల పట్టణ వైసీపీ ఎస్సీ సెల్ నాయకుడు జోగి రాజా మండిపడ్డారు. ఈ సందర్భంగా జోగి రాజా మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విజయవాడ మహా నగరం నడిబొడ్డున రూ. 404.35 కోట్లతో దేశంలోనే ఎత్తైన 125 అడుగుల సామాజిక న్యాయ మహా శిల్పం పేరుతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహం క్రింద భాగంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును తొలగించటం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్నామా... నారా లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగంలో ఉన్నామా అని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికే నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం క్రింద భాగంలో నాటి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరును తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి,మార్టూరు,ఇంకొల్లు మండలాల శాఖల పక్షాన బాపట్ల జిల్లా శాఖ-2 ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గ ఎన్నిక సోమవారం విజయవాడ రెవెన్యూ భవనం నందు జరిగింది.అధ్యక్షులుగా రావుల బాపయ్య, కార్యదర్శిగా కరి రమలేశ్వరరావు,కోశాధికారిగా పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు తెలిపారు.

రేషన్ డీలర్ల సంఘం ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చెరకుపల్లి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కనగాలకు చెందిన పులిమి హేమ సుందర్ కుటుంబానికి మండల రేషన్ డీలర్ల సంఘం ఆర్థిక సాయం అందజేశారు. మండల అధ్యక్షులు నాగుల పున్నారావు చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని కుమారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు ఎల్లెల రజిని సుభాని వాహనదారులు దేవరకొండ జేమ్స్ పఠాన్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : నవంబరు 3న ఒంగోలు నందు తలపెట్టిన మాదిగల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం మాదిగ సోదరులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పూనూరి నరేంద్ర,మంద ఆమోస్,తేళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూములు పట్టా భూములుగా మార్చాలి

రీ సర్వేలో తప్పులను సవరించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సంవత్సరాల తరబడి రైతులు సాగుచేసుకుంటున్నా పట్టా భూములు రీ సర్వే ఫలితంగా ఇనాం భూములుగా మారడంతో తమ భూములు తిరిగి తమకు ఇప్పించాలని జాయింట్ కలెక్టర్‌కు రైతులు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు. చాలా ఏళ్ల నుండి పట్టాభూములను సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే ఫలితంగా తమ భూములన్నీ ఇనాం భూములు గా మారాయని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని చౌటపల్లి, నరసాపురం రెవెన్యూ పరిధిలో గత ప్రభుత్వహయాంలో రీసర్వే జరిగిందని, ఈ సర్వే ఫలితంగా తమ భూములన్నీ ఇనాం భూములుగా మారిపోయాయని రైతులు వాపోతున్నారు.

రీ సర్వే మా కొంపముంచింది :-

రెవెన్యూ పరిధిలో వేలాది ఎకరాల పట్టా భూములు ఉన్నాయని రైతులు తెలిపారు. ఇప్పుడు మా భూములన్నీ ఆన్లైన్‌లో ఇనాం భూములుగా నమోదు అయ్యా యని వారు తెలిపారు. వందల ఏళ్ల నాడు ఇనాం భూములుగా ఉండేవని, కానీ అప్పటి ప్రభుత్వం రైతులకు పట్టాలు మంజూరు చేశారని ఆనాటి నుండి సాగుచేసుకుంటున్నా మన్నారు. ఆన్లైన్ లో తమ పేరు, విస్తీర్ణం, సర్వే, ఖాతా నెంబర్లు కనపడడంలేదని, 1బి, అడం గల్ రావడంలేదని రైతులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వే పై ప్రభుత్వానికి ఫిర్యాదులు రావడంతో రీ సర్వేలో తప్పులను లను సవరించేందుకు అధికారులు సహకరించాలని కోరారు. 1958లో చౌటుపల్లి రెన్యూ అంతా కూడా

కొర్లకుంట జానకి


పసుపులేటి పెద్ద పిచ్చయ్య

విన్నాం భూములుగా ఉండేదని ఆ తర్వాత రెవెన్యూ అధికారులు సెటిల్మెంట్ చేసి పట్టా భూములుగా రైతులకు పట్టాలిచ్చారని అప్పటినుండి ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు వన్ బి పాస్పుకులు కూడా ఇచ్చారని బ్యాంకులలో రుణాలు కూడా పొందామని రైతులు తెలియజేశారు కానీ రిసర్వే పుణ్యాన అన్ని కోల్పోయామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తప్పులను సవరించి రైతులు ఆదుకోవాలని కోరుతున్నారు.

రుణాలు చెల్లించండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సోమవారం సీఎస్‌పురం కెనరా బ్యాంక్‌ని కస్టమర్స్ మీటింగ్లో పాల్గొని ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్క బ్యాంకు ఖాతా దారుడు బ్యాంకులో ప్రతి వ్యక్తి డ్వాక్రా మహిళలు కానీ సకాలంలో చెల్లించి తదుపరి లోన్ తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యానికేతన్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు చీమకుర్తిలోని విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థిని ఎంపిక అయ్యారని స్కూల్ కరస్పాండెంట్ పి. రవీంద్ర బాబు తెలియజేశారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో ఎ.లత గోల్ కీపర్ గా ఉమ్మడి ప్రకాశం జిల్లా హాకీ టీమ్‌కు ఎంపిక కావటం జరిగింది. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే.శ్రీ నివాసరావు, కే.ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2000 కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-మర్రిపూడి : భారత కమ్యూనిస్టు పార్టీ కొండెపి నియోజకవర్గ సహాయ కార్యదర్శి గద్దల బాలకోటయ్య పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కురూ.2000 కోట్లు కేటాయించి తక్షణమే వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలని కోరుతూ మర్రిపూడి మండలం తహసీల్దార్ సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండెపి మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి జి రజిని టీ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

టపాసుల విక్రయదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఎస్ఐ వేజండ్ల అజయ్ బాబు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలకు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఐ వేజెండ్ల అజయ్ బాబు అన్నారు. మండలంలో అక్ర మంగా టపాసులు తయారు సరఫరా విక్రయ దారులు అనుమతులు లేకుండా నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయిస్తేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామని తెలిపారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘ టనలు జరిగినా అత్యవస ర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101 పోలీస్ డయల్ 100 ,112 లకు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీఐ హజరత్తయ్య

విశాలాంధ్ర-సింగరాయకొండ : బ్యాంక్ ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం సింగరాయకొండ మండల పరిధిలోని కెనరా బ్యాంకులో ఖతాదారులకు సోమవారం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చే యడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింగరాయకొండ సిఐ హజరత్తయ్య మాట్లాడుతూ నిత్యం ఆన్ లైన్ ఆఫ్ లైన్ ద్వారా పెరుగుతున్న సైబర్ నేరాలతో ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్నారని ప్రజలు ఈ నేరాలపై అవగాహన పెంచుకోవడం వల్ల నేరాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఎవ్వరు ఫోన్ చేసిన పర్సనల్ డేటాను తెలియపర చరాదని, రోజు రోజుకు అధికమవుతున్న సైబర్ నేరాలపై కెనరా బ్యాంక్ ఖాతా దారులకు అవగాహన కల్పించేందుకు కెనరా బ్యాంక్ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కెనరా బాంక్ రీజినల్ మేనేజర్ రవికిరణ్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గజ్జకొండ రామాంజనేయులు పెరుగుతున్న సైబర్ నేరాల తో ఖాతాదారులు నష్ట పోకుండా చట్టపరంగా అవగాహన కలిగి ఉండేందుకు కెనరా బ్యాంక్ తరుపున ఖాతాదారులకు అవగాహన కార్యక్ర మాలను చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బిల్లా విజయ్ భాస్కర్ ఖాతాదారులకు బాంక్ సేవల గురించి అవగాహన కల్పిస్తూ ఈ అవకాశాన్ని ఖాతా దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితోపాటు ఖాతాదారులు పాల్గొన్నారు.

లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించండి

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నియోజకవర్గంలోని విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజ కవర్గంలో ట్రాన్స్ఫార్మర్ల కొరత, పంట పొలాలకు విద్యుత్ సప్లై, ట్రాన్ఫార్మర్స్ అవసరత మరియు గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని, సోలార్ విద్యుత్ సప్లై మరియు వినియోగం తదితర అంశాల పై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ డీఈ మరియు ఏఈలు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో అన్నా క్యాంటీన్ ను స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు భోజనం నాణ్యత ఎలా ఉంది ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్ లో ఆహారం అందే తీరు క్యాంటీన్ కు వచ్చిన వారితో మాట్లాడి అన్నం కూరలు పరిశీలించారు. అందరితో పాటు కలిసి భోజనం చేశారు. భోజనం రుచి ఉందని పరిసరాల పరిశుభ్రత కూడా బాగుందని ఈ సందర్భంగా ఉగ్ర పేర్కొన్నారు. భోజనం కోసం వచ్చిన వాళ్ళతో కొంత సేపు ముచ్చటించారు. అన్నా క్యాంటీన్ లో వడ్డిస్తున్న భోజనం పట్ల వారందరూ సంతృప్తి వ్యక్తం చేశారు.

పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగిందని సంఘం అధ్యక్షులు ముత్తవరపు స్వతంత్ర దేశ కుమార్ తెలిపారు. సోమవారం పాలకేంద్రం నందు జరిగిన కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులకు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ బహుమతులను పంపిణీ చేశారు. పాల దిగుబడి ఉత్పత్తులలో ఇసుకపల్లి పాలకేంద్రం జిల్లాలోని అగ్రగామిగా ఉందని రైతులు అందిస్తున్న తోడ్పాటుతో పాల కేంద్రం అభివృద్ధి చెందుతున్నదని, రైతులు అందిస్తున్న సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని అధ్యక్షులు తేజ్ కుమార్ అన్నారు. పాల కేంద్రం అధ్యక్షులు తేజ్ కుమార్, కార్యదర్శి ఏ వీరశంకర్, డైరెక్టర్లు కోటపాటి ప్రవీణ్, గుమ్మడి కోటేశ్వరరావు, గుత్తికొండ ధనుంజయరావు, గోగినేని రమేష్ బాబు, కెవి సాంబశివరావు, ఏ శ్రీనివాసరావు, కె శాంతి కుమారి, వెంకటేశ్వరమ్మ,ఎం పుష్పలత, కే నాంచారరావు, రైతులు పాలకేంద్ర సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్లు నిరసన

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గిద్దలూరు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పాలసీల మీద జీఎస్టిని రద్దు చేయాలని ఎల్ఐసి ఏజెంట్లు డిమాండ్ చేశారు. పాలసీల మీద బోనసులు పెంచాలని ఏజెంట్లకు కమిషన్లు యధావిధిగా ఉంచాలని కోరారు. లక్ష సమ్మర్ సూడు ని ఇతర విధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, సెక్రటరీ రామకృష్ణయ్య, ట్రెజర్ అళ్ళబాబు మరియు ఏజెంట్లు పాల్గొన్నారు.

సభ్యత్వంతో కార్యకర్తలకు ధీమా

విశాలాంధ్ర-పామూరు : టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు ధీమా ఏర్పడుతుందని మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావులు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక శేష మహ థియేటర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో టిడిపిలో పాత, కొత్త సభ్యత్వాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. సభ్యత్వంతో కలుగు ప్రయోజనాలను వివరించి నమోదు చేసుకోవాలన్నారు.

కెనరా బ్యాంక్ సేవలు వినియోగించుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఖాతాదారులను మేనేజర్ అఖిల్ కోరారు. సోమవారం వెలిగండ్ల కెనరా బ్యాంక్ కార్యాలయంలో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రుణాలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రతిరోజూ గోల్డ్ రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఆఫీస్, సీనియర్ మేనేజర్ రవిశ్రీ, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, రోజ్ ప్రిన్సి ఖాతా దారులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ ప్యాకేజీ నగదు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-అర్ధవీడు : పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల రూపాయలు వచ్చే బడ్జెట్‌లో కేటాయించి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని నిర్వాసితులకు నష్టపరిహారం ఆర్ఆర్ ప్యాకేజీ నగదు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అర్ధవీడు మండలం తహసీల్దార్‌కి ఆ మండల సీపీఐ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి వి. జోసఫ్ రైతు సంఘం నాయకులు దాకాల. పుల్లయ్య జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి కొత్తకోట. వెంకటేశ్వర్లు నియోజకవర్గ ఏఐటీయూసీ నాయకులు ఆరు. యోగయ్య వేల్పుల అంకయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు,నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ పాఠశాలల్లో బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో ఒప్పంద, పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ నియామక పత్రాలను సోమవారం అందచేశారు. కేజీబీవీ చీరాలలో సిఆర్‌టి ఫిజిక్స్ టీచర్‌గా ఎంపికైన తాళ్లూరి సౌజన్య, కేజీబీవీ బల్లికురవలో అకౌంటెంట్ గా ఎంపికైన నల్లగుండ్ల స్వాతి, చీరాల ఏపీ మోడల్ స్కూల్‌లో పార్ట్ టైమ్ టీచర్ గా ఎంపికైన రవి నియామక పత్రాలు అందజేశారు. సర్వ శిక్ష అభియాన్ ఏపీసి లక్ష్మీకుమారిలు పాల్గొన్నారు.

'యార్లగడ్డ'కుటుంబానికి నష్టపరిహారం అందజేత

విశాలాంధ్ర - బాపట్ల : రేపల్లె మండలానికి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు ఒక కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్‌లోని లాకప్‌లో ఉండగానే 2015లో మృతి చెందారు. ఈ విషయంపై మృతుడి తల్లిదండ్రులు యార్లగడ్డ సుబ్బారావు, వెంకటేశ్వరమ్మలు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఢిల్లీలోని ఎన్‌హెచ్ఆర్‌సి బాధిత కుటుంబానికి రూ.ఐదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. నగదును మృతుడు తల్లిదండ్రులకు చెక్కు రూపంలో కలెక్టర్ అందించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కలెక్టరేట్ విభాగం పర్యవేక్షకులు సీతారత్నం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసి చీరాల ఆర్డీవో

విశాలాంధ్ర - బాపట్ల : చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమితులైన టి.చంద్ర శేఖర్ నాయుడు సోమవారం కలెక్టర్ జె వెంకట మురళిని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. డివిజన్ పరిధిలో రెవెన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

పోలీసులు రక్తదానం

విశాలాంధ్ర - రేపల్లె : ఈనెల 27 నుండి 37వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం రేపల్లె పోలీస్ సర్కిల్ టౌన్ ఆధ్వర్యంలో రేపల్లె ప్రభుత్వ వైశ్యాల్లోని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని బ్లడ్ బ్యాంకు నందు పోలీసులు, సిబ్బంది, రక్తదానం చేశారు. దాతల రక్త దాన కార్యక్రమంలో రేపల్లె పోలీస్ డి.ఎస్.పి ఏ శ్రీనివాసరావు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 70 నుండి 80 మంది రక్తదాతలు రక్తాన్ని అందించారు. రేపల్లె పట్టణ పరిసర ప్రాంతాల నుండి వివిధ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్స్, సిబ్బంది, రక్త దాతలు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రాణదాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ తరపున బ్రాంచ్ కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, డిఎస్పి శ్రీనివాసరావు, పట్టణ సీఐ మల్లికార్జునరావు, రూరల్ సీఐ సురేష్ బాబులు, ప్రత్యేక కృతజ్ఞతలు రక్తదాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సైలు, కానిస్టేబుల్స్, ఏఎస్ఐలు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, ఏ ప్రభాకర్ రావు, సయ్యద్ కరిముల్లా, పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

సీపీఐ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నిత్యవసర వస్తువుల ధరలు ంచాలని జిల్లా సీపీఐ ఆధ్వర్యంలో పెదనంది పాడు ఫ్లైఓవర్ అంబేద్కర్ బొమ్మ వద్ద సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్,కార్యకర్తలుతొ కలిసి నిరసన తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన దగ్గర నుండి రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పోతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ దినాల్లో పేదవాడు రెండు పూటలా తిండి తినలేక పూట గడవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిన్న మొన్నటి వరకు కార్మికులు ఇసుక లేక పని లేక వీధుల పాలయ్యారని, కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పేదల ఆకలి తీర్చే విధంగా ఆలోచించాలన్నారు.

నిత్యవసర వస్తువులు ధరలు చూస్తే ఆకాశం నుంచి దిగి వచ్చే పరిస్థితి కనిపించలేదని వ్యవసాయ మార్కెట్ చూస్తే ఆకుకూరలు పదికి మూడు కట్టలు ఇచ్చే రోజులు పోయాయని ఒక కట్ట రూ.15 అమ్మే స్థితికి వచ్చిందని నూనె పప్పు దినుసులు ఎవరికి నచ్చినట్టు వాళ్ళు అధిక ధరలతో అమ్ముతున్నారని చేతికి అందినంత దోపిడీ జరుగుతుందన్నారు. ఈ పరిస్థితులను చక్కబెట్టాల్సిన అధికారులు ఏపీ గదులకే పరిమితమయ్యారని నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించే ఏర్పాటు చేయాలని సీపీఐ తరపున నిరసన కార్యక్రమాలు చేపట్టిందనన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్, సుబ్బారెడ్డి, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- జిల్లా ఎఎస్పీ టీపీ విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏఆర్ కార్యాలయ ఆవరణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఏఎస్పీ విఠలేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాని ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలపాలని కోరారు. యువతీ యువకులు ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించి స్వచ్ఛందంగా రక్తం దానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. అనంతరం పోలీసులు బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఏ.ఆర్ డిఎస్పి చంద్ర మోహన్, బాపట్ల పట్టణ సీఐ అహ్మద్ జానీ, ఎ ఆర్ సీఐలు ,ఎస్సైలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బట్టు,బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే సుబ్బారావు, భవాని, జయపాల్ పాల్గొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ అవార్డుకు శ్రీనివాసరావు ఎంపిక

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : పిట్లలవానిపాలెం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. అయన చేసిన సేవలు గాను అంతర్జాతీయ మనం ఫౌండేషన్ వారు జవహర్ లాల్ నెహ్రూ జాతీయ అవార్డు 2024కు ఎంపిక చేయడం జరిగిందని మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.చక్రవర్తి ఓ ప్రకటనలో తెలిపారని శ్రీనివాసరావు తెలిపారు.ఈ అవార్డును జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో మనం ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమంలో అందచేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.అవార్డుకు ఎంపికైన గ్రంథాలయానికి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావుకి బాపట్ల జిల్లా పలువురు ప్రముఖులు, గ్రంథాలయ పాఠకులు, మిత్రులు శ్రేయోభిలాషులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

సంక్షోభంలోనూ సంక్షేమం అమలు

- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు

విశాలాంధ్ర - బాపట్ల : సంక్షోభంలోనూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు దిశగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే అని బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తెలిపారు. సోమ వారం ఆయన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సలగల మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకుని చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం దీపం పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. కేవలం మాటలకి పరిమితమైన పార్టీ కాకుండా ఏవైతే వాగ్దానాలు చేశారో వాటిన్నింటిని కూడా అమలు చేస్తున్నారన్నారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటిరాజాను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ బండ్లమూడి భాస్కర్‌రావు,బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బడుగు నాగేశ్వరరావు తదితరులున్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశామని నగరం ఎక్సైజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్ తెలిపారు.సోమవారం అయన మాట్లాడుతూ నిజాంపట్నం మండలంలోని జంపనవారిపాలెం గ్రామం పరిసర ప్రాంతాలలో నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి సుమారు 700 లీటర్ల బెల్లపు ఊటతో పాటు రెండు సారా బట్టీలను ధ్వంసం చేశామన్నారు.గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసిన, అమ్మకాలు జరిపిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.గ్రామాల్లో ఎవరైనా నాటు సారా తయారు చేస్తున్నారనే సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని బహుమానం కూడా ఇస్తామని తెలిపారు. ఎక్సైజ్ కానిస్టేబుల్స్ కె. వెంకటరమణ, పి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మా బిడ్డను ఆదుకోండి: చేనేత కుటుంబం

విశాలాంధ్ర - బాపట్ల : వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయితీ చేనేతపురి గ్రామానికి చెందిన చేనేత కుటుంబం తమ ఆర్థిక పరిస్థితులు సవ్యంగా లేని కారణంగా మానసికంగా శారీరకంగా వికలాంగురాలైన తన కుమార్తె ఉషను పోషించగలిగే శక్తి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ జెవి మురళి ని కలిసి వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే చేనేత కుటుంబానికి గుర్రం చెందిన వెంకటసుబ్బయ్య, శివ పార్వతి దంపతులు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. వారి కుమార్తె ఉష (17) మానసికంగా శారీరకంగా వికలాంగురాలు అయిన కారణంగా పోషణ భారం కుటుంబంపై తీవ్రంగా పడటంతో కుటుంబ పోషణ కష్టతరమైందని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంలో తెలిపారు. స్పందించిన కలెక్టర్ జెవి మాట్లాడుతూ వికలాంగురాలు కోటాలో ఆమెకు ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు,